విశాలాంధ్ర	దినపత్రిక	
చందా వివరాలు	16 పైసలు	
	ఏజెంటుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రు. 4-88	రు. 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/V3/41

విశాలాంధ్ర

704382

సంపుటి 23 సంచిక 348 | విజయవాడ 18-3-74 సోమవారం | 4 పేజీలు 16 పైసలు

న్యూస్‌ప్రింట్ -

[illegible]
మైన ధర్మల తీసుకో[illegible]
మంత్రి శ్రీ [illegible]
ప్రభుత్వం తీసుకొన్న
న్యూస్‌ప్రింట్ [illegible]

ఇదీ లోకం

"గార్డులు లేకపోతే గూడ్సుబళ్ళు ఆగుతాయా? అట్టే మాట్లాడితే నేనే నడిపిస్తా."

నేపాల్ రాజుకు కొద్దిలో ప్రమాదం తప్పిన వైనం

ఖాట్మండ్, మార్చి 16

నేపాల్ రాజు బీరేంద్ర నేడు బిరట్ నగర్‌లో అధికారులతో చర్చలు జరుపుతున్న గది సమీపంలో పెద్దప్రేలుడు సంభవించింది.

అయితే ఎటువంటి ప్రమాదం జరుగకుండా బీరేంద్ర తప్పించుకున్నారు ఈ ప్రేలుడులో ఇద్దరు మరణించారు. 37 మందికి గాయాలు తగిలాయి

ఆగ్నేయ నేపాల్‌లో పర్యటనసందర్భంగా బీరేంద్ర బిరట్ నగర్ వచ్చినట్లు నేపాల్ జాతీయ వార్తా సంస్థ తెలిపింది.

[illegible] సాంకేతిక జ్ఞానంతో ఫ్యాక్టరీలు

సుబ్రహ్మణ్యం హామీ

నైరోబీ మార్చి 17

భారతదేశ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని కెన్యాలో పరిశ్రమలనుస్థాపించనున్నందుకు పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీసి సుబ్రహ్మణ్యంహామీనివ్యక్తపరిచారు.

బిర్లాలకుచెందిన పాన్ ఆఫ్రికన్ పేపర్ మిల్స్ రేమండ్ ఉలెవ్ ఫ్యాక్టరీని సందర్శించారు క్రమంగా మేనేజిమెంటులో కీలక స్థానాల్లో కెన్యా దేశస్థులను నియమించాలని అన్నారు

ఇజ్రాయిల్ సైన్యాన్ని తిప్పికొట్టిన సిరియా గస్తీదళాలు

డమాస్కస్, మార్చి 17

ఇజ్రాయిల్ దురాక్రమణ సైన్యాన్నొకదాన్ని సిరియా గస్తీదళాలు తిప్పికొట్టాయి ఈ విషయం సిరియా సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

నేటి ఉదయం 6.30 గంటలకు ఈ ఘర్షణ జరిగింది ఇజ్రాయిల్ సైన్యంలో అనేకులు చనిపోవడంతో ఇజ్రాయిల్ సైన్యాలు వెనక్కి తగ్గాయి.

గోధుమ ధరలు, సేకరణ విధానంపై

కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటీ చర్చలు

టోకు వ్యాపారం స్వాధీనానికి స్వస్తి చెప్పే సూచన

న్యూఢిల్లీ మార్చి 17

నిన్న జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చలను దృష్టిలో వుంచుకొని రాబి కాలంలో గోధుమ సేకరణ నూతన ధరలనుగురించి కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటీ నేడు చర్చలు జరిపింది

తప్పు అనవసరంగా జరిగించని ఈ వారంలో మరికొన్నిసార్లు కమిటీ సమావేశమై ఈ విషయంపై చర్చలు జరుపుతుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి

వ్యవసాయ ధరల కమిషన్ సిఫార్సు చేసినట్లుగా క్వింటాల్ ధర రు 90 నుంచి రు 100 స్థానే రు 110 నుంచి రు 115 గా నిర్ణయించితే ఏర్పడే పరిస్థితిని ప్రభుత్వం ఇవ్వదలచి వచ్చే సబ్సిడీని గురించి రాజకీయ వ్యవహారాల కమిటీ చర్చించింది

ప్రభుత్వం ప్రకటించిన రు.85 ల మద్దతు ధర ప్రాతిపదికపై 1974 75 సంవత్సర బడ్జెట్‌లో రు. 120 కోట్లు మాత్రమే కేటాయించబడినవి పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లు డిమాండ్ చేసినట్లుగా ధరలు పెంచినట్లయితే సబ్సిడీరూపంలో కేంద్రంపై అదనపు ఆర్థిక భారం పడుతుంది దీనివల్ల వచ్చే సంవత్సరపు బడ్జెటు లోటుకూడా పెరుగుతుంది

సేకరణ విధానానికి సంబంధించి ఈ కమిటీ ఎటువంటి నిర్ణయంతీసుకోలేదు

టోకు వ్యాపార స్వాధీనానికి స్వస్తి

టోకు వ్యాపార స్వాధీనానికి స్వస్తి చెప్పనున్నట్లు తెలుస్తున్నది అయితే సేకరణకు సంబంధించిన ప్రత్యామ్నాయ విధానంపై తుదినిర్ణయం తీసుకోబడలేదు

పశ్చిమబెంగాల్‌లో ఇంజనీర్లు డాక్టర్లు [illegible] 3 నెలలుగా చేస్తున్న సమ్మెపై ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే నివేదికను సమావేశం పరిశీలించింది.

ఈ సమ్మె విషయంలో దృఢమైన వైఖరి నవలంబించాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నట్లు శ్రీ రే యీ సమావేశంలో వివరించినట్లు తెలుస్తున్నది కేంద్రంనుంచి రాష్ట్రప్రభుత్వంపై ఉద్యోగులు ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నించకుండా వుండేందుకు వీలుగా ప్రభుత్వవైఖరి స్పష్టం చేయవలసిందిగా ఆయన కోరారు,

జనరల్ బెవూర్ బాగ్దాద్ రాక

బాగ్దాద్ మార్చి 16

భారత సైన్యాధిపతి జనరల్ జి జి బెవూర్ నాయకత్వానగల ప్రతినిధివర్గం నేడిక్కడికి వచ్చింది ఇరాక్ సైన్యాధిపతి ఆహ్వానంమేరకు ప్రతినిధివర్గం వచ్చింది

భారత ఇరాక్‌ల మధ్య దృఢమైన సన్నిహిత స్నేహ సంబంధాలున్నాయని జనరల్ బెవూర్ విమానాశ్రయంలో విలేకరులతో అన్నారు

ఇజ్రాయిల్ తిరస్కృతి

గోలన్ ప్రాంతంనుంచి ఉపసంహరణకు

వాషింగ్టన్ మార్చి 17

గోలన్ పర్వత ప్రాంతంనుంచి పూర్తిగా ఉపసంహరించుకోవాలన్న సిరియా డిమాండ్‌ను ఇజ్రాయిల్ తిరస్కరించింది

1967 యుద్ధం సందర్భంగా ఆక్రమించుకున్న ప్రాంతాలనుంచి తాను వైదొలగదలచలేదని ఇజ్రాయిల్ విదేశాంగమంత్రి ఎబన్ నేడిక్కడ అన్నారు

గోలన్ ప్రాంతంలో మేము వుండకపోతే శాంతి వుండదు అని ఆయన చెప్పుకున్నారు

అమెరికా విదేశాంగ మంత్రి కిసింగర్‌తో చర్చించిన అనంతరం ఆయన ఇక్కడి టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పై విధంగా సిరియా ప్రతిపాదనను తిరస్కరించారు

విద్యావిధానాలతో పొంతనలేని ఆర్థికాభివృద్ధి

ఆసియా దేశాలపై ఐ. రా. స. ఆర్థిక కమిషన్ నివేదిక

సింగపూర్ మార్చి 17

ఆసియా దేశాల్లో విద్యావిధానాలకూ ఆర్థికాభివృద్ధికి ఎక్కడా పొంతన లేకుండా పోతున్నదని ఆసియా దూర ప్రాచ్య దేశాలపై ఐ రా స ఆర్థిక కమిషన్ రూపొందించిన నివేదికలో పేర్కొన్నారు

ఆసియా దేశాల్లో ఒకవైపు పట్టభద్రుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతుండగా మరోవైపు నిరుద్యోగుల సంఖ్యకూడా విపరీతంగా పెరిగిపోతున్నదని ఆ దేశాల విద్యావ్యవస్థలో సంక్షోభం బయలుదేరడానికి ప్రధాన కారణం ఈ పరిస్థితేనని కమిషన్ తెలిపింది

విద్యా వ్యవస్థలో సంక్షోభాన్ని పరిష్కరించాలంటే ఆదేశాల్లో సత్వర ఆర్థికాభివృద్ధి జరగాలని సూచించింది

ఐ రా స ఆర్థిక కమిషన్ సభ్యదేశాలు యీ నెల 27 న కొలంబోలో సమావేశం కానున్నాయి ఆయాదేశాల ఆర్థిక, విద్యా సమస్యలపై సమావేశంలో చర్చిస్తారు

ఆసియా దేశాల్లో విద్యాధికులు తక్కువలుగా వున్నారని అయితే వారి స్థాయికి తక్కువగా ఉన్న పనులను చేయడానికి వీరు ఇష్టపడడం లేదని ఒకవైపు యూనివర్శిటీలు అసంఖ్యాకంగా పుట్టుకొస్తున్నాయని మరోవైపు నిరక్షరకుక్షుల సంఖ్యకూడా విపరీతంగా పెరిగిపోతున్నదని కమిషన్ ఆందోళన వ్యక్తంచేసింది

ఆసియాదేశాల్లోయువకులుఉద్యోగందొరుకుతుందన్న భరోసా లేకపోయినప్పటికీ యూనివర్శిటీ స్థాయివిద్య కొనసాగిస్తున్నారని వాణిజ్య సాంకేతిక విద్యాసంస్థలను రెండవతరగతి సంస్థలుగా పరిగణిస్తున్నారని నివేదికలో తెలిపారు.

శ్రీ స్వరణ్‌సింగ్ కైరో రాక

కైరో మార్చి 17

భారత విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఒక రోజు పర్యటనకు నేడిక్కడికి వచ్చారని టాన్ తెలియజేసింది

ఈజిప్టు విదేశాంగ మంత్రి ఇస్మాయిల్ ఫామీతో పశ్చిమాసియా తాజా పరిస్థితిని గురించి ఆయన చర్చిస్తారని తెలుస్తున్నది

శ్రీ స్వరణ్‌సింగ్ రేపు అల్జీరియాకు బయలుదేరి వెళతారు

భారత్-ఎమెన్‌ల సాంస్కృతిక ఒప్పందం

ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ మార్చి 17

సాంస్కృతిక ఒప్పందంపై భారత్, ఎమెన్‌లు నేడు సంతకాలు చేశాయి

ఈ ఒప్పందం క్రింద రెండు దేశాలు విద్యా, శాస్త్రీయ, సాంకేతిక, సాంస్కృతిక, సమాచార, క్రీడా రంగాలలో పరస్పరం సంబంధాలను పెంపొందించుకుంటాయి

రెండు దేశాలు యిటువంటి ఒప్పందంపై సంతకాలు చేయడం యిదే ప్రథమం

విద్యావేత్తలను శాస్త్రీయ సాంకేతిక నిపుణులను పరస్పరం మార్పిడి చేసుకునేందుకు [illegible] అవకాశం కల్పిస్తుంది

డాక్యుమెంటరీ చిత్రాలు రేడియో కార్యక్రమాలను పరస్పరం మార్పిడి చేసుకుంటాయి ఆయా దేశాల సాంస్కృతిక కేంద్రాలను రెండు దేశాలు ప్రోత్సహిస్తాయి

ఒప్పందంపై కేంద్ర విద్యాశాఖమంత్రి శ్రీ నూరుల్ హసన్, ఎమెన్ విదేశాంగశాఖ మంత్రి మూసెలు సంతకాలు చేశారు

ఒప్పందం అమలుచేయడానికి సంబంధించిన కార్యక్రమాలను రూపొందించడానికి సంయుక్త కమిటీలను నియమించడానికి రెండుదేశాలు నిర్ణయించాయి

హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా వుంచాలన్నదే రెండుదేశాల అభిప్రాయమని నూరుల్‌హసన్ ఈసందర్భంలో మాట్లాడుతూ తెలిపారు

ఎమెన్ విదేశాంగమంత్రి శ్రీ నూరుల్ హసన్ అభిప్రాయాలను బలపరుస్తూ ఇప్పటికే రెండు దేశాలమధ్య నెలకొని వున్న సంబంధాల పొడిగింపే ఈ ఒప్పందమని అన్నారు

సోవియట్ రక్షణ మంత్రి ఇరాక్ పర్యటన

మార్చి 23 నుండి 27 వరకు

బీరుట్, మార్చి 17

సోవియట్ రక్షణమంత్రి మార్షల్ ఆండ్రీగ్రెచ్‌కో మార్చి 23 వ తేదీ నుండి 27 వరకు ఇరాక్‌లో అధికార పూర్వకంగా పర్యటించ నున్నట్లు బాగ్దాద్ రేడియో నిన్న ప్రకటించింది

, ఇరాక్ ప్రభుత్వ ఆహ్వానంపై మార్షల్ గ్రెచ్‌కో ఆ దేశంలో పర్యటించనున్నట్లు తెలిసింది

ఇరాక్ అధికారులకు, ఉత్తర ఇరాక్‌లో తిరుగుబాటు చేస్తున్న కుర్దు ప్రజలకు మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న సందర్భంగా ఆ దేశంలో గ్రెచ్‌కో పర్యటిస్తున్నారని తెలిసింది గత ఐదురోజులుగా ఇరాక్ సైనికులకు కుర్దు ప్రజలకు మధ్య భయంకరమైన ఘర్షణలు జరుగుతున్నట్లు వార్తలు అందాయని కూడా ఆ రేడియో తెలియజేసింది

ఇంటి కప్పు కూలి 8 మంది మృతి

అమృతసర్ మార్చి 17

దాల్‌ఖటికాన్ ప్రాంతంలో ఒక ఇంటి పై కప్పు కూలిన ఫలితంగా ఒక పసిపాపతో సహా మొత్తం 8 మంది మరణించారు

ఈ ఘటన గతరాత్రి జరిగింది మరి కొంత మంది గాయపడ్డారు గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చారు

ప్రపంచ వ్యాపితంగా ఆహార సంక్షోభం

వాషింగ్టన్, మార్చి 17

అమెరికాతో సహా ప్రపంచ వ్యాపితంగా ఆహార సంక్షోభం ఏర్పడింది ప్రస్తుతం ప్రపంచంలోని ఆహార ధాన్యాల నిల్వలు రెండు నెలలకు కూడా సరిపోవు అమెరికాలో ఆహార ధాన్యాల కొరత యింత తీవ్రంగా ఎన్నడూ లేదు

దీనివల్ల ప్రపంచవ్యాపితంగానే ఆహార పరిస్థితిలో తీవ్రమైన క్లిష్టపరిస్థితి ఏర్పడవచ్చునని అనేకమంది పరిశీలకులు భావిస్తున్నారు

రానున్న కొద్దినెలల్లో అమెరికాలో రికార్డు పంటలు పండుతాయనీ ఫలితంగా ఆహార ధాన్యాలకొరత కొంతవరకు తగ్గుతుందనీ అమెరికా వ్యవసాయశాఖ జోస్యం చెప్పింది. అయితే ఈ జోస్యంకూడా అంత స్పష్టంగా లేదు

అధ్యక్షుడు నిక్సన్‌తోసహా అమెరికా ప్రభుత్వ అధికారులు ఆహారసమస్య, ఇంధన సంక్షోభం విషయంలో ఏమిచర్యలు తీసుకోవాలనే విషయంలో స్థిరమైన అభిప్రాయం లేదు అమెరికా పార్లమెంటు కూడా యీసమస్యలపై చీలిపోయివుంది అమెరికా భవిష్యత్తులో మంచివాతావరణం అదృష్టం మాత్రమే సహాయపడగలదని భావిస్తున్నారు

అమెరికాలో ధరల పెరుగుదల

ఈ పరిస్థితి విస్తృతస్థాయిలోఏర్పడింది. గత సంవత్సరం అమెరికాలో జీవితావసర వస్తువుల ధరలు 14 శాతం పెరిగిపోయాయి ఈ సంవత్సరం వాటి ధరలు తిరిగి 8 నుండి 15 శాతం వరకు పెరుగుతాయని అమెరికా ఆహారశాఖ తెలిపింది కాని 30 శాతం వరకు ధరలు పెరుగుతాయని సెనేటర్ జార్జి మెక్ గవర్న్ జోస్యం చెప్పారు

అమెరికన్లు గత 40 సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా ఈ సంవత్సరం జీవితావసర వస్తువుల కొనుగోలు తగ్గించివేశారు మాంసం, చేపలు గుడ్లుకూడా చాలా తక్కువగా తిన్నారు

1972 లో సోవియట్ యూనియన్‌కు గోధుమలు అమ్మినప్పుడు గోధుమల ధర బుషెల్ 1 60 డాలర్లు మాత్రమే వుండగా గత జూలైలో 2 50 డాలర్లకు, ఇటీవల 6 డాలర్ల వరకు పెరిగిపోయాయి

అమెరికా వ్యవసాయ క్షేత్రాల ఆదాయం గత సంవత్సరం 2 600 కోట్ల డాలరు పెరిగింది ఫలితంగా వందలాదిమంది కొత్త వ్యవసాయ యంత్రాలను విపరీతంగా కొంటున్నారు

మార్కెట్లలో ఆహారధాన్యాల ధరలు విస్తృతంగా పెరిగిపోయాయి

విదేశాలలో కరువుపరిస్థితులు ఏర్పడ్డాయి మధ్య ఆఫ్రికాలో ఆహార కరువు వేలాదిప్రజలు చనిపోయారు భారతదేశంలో ఆహార ధాన్యాలకొరత ఏర్పడిందనీ వచ్చే మాసాల్లో కరువు ఏర్పడవచ్చునని అమెరికా రాయబారి పాట్రిక్ మోయినిహాన్ జోస్యం చెప్పారు

ఆర్. టి. సి. చే టైర్ ఫ్యాక్టరీ

మంత్రి శ్రీ చొక్కారావు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 17

టైర్ల ఫ్యాక్టరీని స్థాపించటానికి ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ ప్రయత్నిస్తున్నట్లు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ జె చొక్కారావు నేడిక్కడ వెల్లడించారు

కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ సమావేశంలో ప్రసంగిస్తూ ఫ్యాక్టరీ స్థాపనకు లైసెన్సు యివ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని శ్రీ చొక్కారావు వెల్లడించారు

లైసెన్సు లభించగానే స్థల ఎంపిక జరగ

(మిగతా 4 వ పేజీలో)

సింహా ప్రారంభ

హైద

యాత్రికులకు ఆ[illegible] కల్పిస్తూ వినోదయాత్రాభివృద్ధి చేయడం అవసరమని కేంద్ర [illegible] శాఖ స్టేట్ మంత్రి శ్రీమతి సర[illegible] నేడిక్కడ తెలియజేశారు

నెహ్రూ జూ[illegible] పా[illegible] "సింహాలసఫారీపార్కు"ను ప్రారంభిస్తూ ఆమె పై విధంగా తెలిపారు. రు 17 లక్షల వ్యయంతో ఈ పార్కు నిర్మించారు ఆగ్నేయాసియాలో ఇటువంటి పార్కు ఏర్పాటుచేయడం ఇదే ప్రథమం

12 హెక్టార్లలో ఈ పార్కును ఏర్పాటుచేశారు ప్రస్తుతం ఐదు సింహాలను పార్కులో వదిలిపెట్టారు త్వరలో మరో ఐదు సింహాలనుతీసుకవస్తారని తెలుస్తున్నది చుట్టూ 18 అడుగుల ఎత్తున కంచె ఏర్పాటుచేశారు

గతసంవత్సరంవినోదయాత్రలవల్ల రు 50 కోట్ల విదేశీమారకం లభించిందని శ్రీమతి మహిషిఅన్నారు ఈ సంవత్సరంఅది రు 65 కోట్లకు పెరుగుతుందని అంచనా.

రాష్ట్రంలో వన్యమృగ జీవనంపై ఒక పుస్తకాన్ని ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు ఈ సందర్భంగా విడుదల చేశారు. రాష్ట్రంలో వినోదయాత్రా కేంద్రాల అభివృద్ధికి కేంద్రం సహాయం చేయాలని అన్నారు పోచంపాడు పెద్దేరు ఏజెన్సీ ప్రాంతం అరకు లోయలను వినోదయాత్రా కేంద్రాలుగా అభివృద్ధి చేయవచ్చునని అన్నారు

త్వరలో స్వతంత్రసంస్థలుగా ప్రభుత్వరంగఉక్కుఫ్యాక్టరీలు

న్యూఢిల్లీ, మార్చి 1

బొకారో, భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీలను చట్టబద్ధమైన స్వతంత్ర కంపెనీలుగా మార్చి ప్రత్యేక డైరెక్టర్ల బోర్డులను ఏర్పాటు చేయడంద్వారా హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్‌ను పునర్నిర్మించాలనే ప్రతిపాదనను ఉక్కు-గనుల మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది త్వరలోనే యీ ప్రతిపాదనపై నిర్ణయం జరుగుతుంది.

ఈ స్వతంత్ర ఉక్కు కంపెనీలు ఇండియా స్టీల్ అథారిటీ లిమిటెడ్ మార్గదర్శకత్వంక్రింద పనిచేస్తాయి

హెచ్ ఎస్ ఎల్ తదితర భారీ పరిశ్రమల పునర్నిర్మాణ ప్రతిపాదనను భారత స్టీల్ అథారిటీ ముందుకు తెచ్చింది ప్రధానమైన అన్ని ఉక్కు కర్మాగారాల నిర్వహణ బాధ్యతలు తీసుకుని స్వతంత్రంగా కార్యకలాపాలు నిర్వహించే కేంద్రాలుగామార్చడం అటువంటి మార్పు ప్రవేశ పెట్టడంలో ప్రధాన లక్ష్యం

ఒకే సంస్థ హెచ్ ఎస్ ఎల్ క్రింద అన్ని ఉక్కు కర్మాగారాలు వుండడంవల్ల విడివిడిగా ఉక్కు కర్మాగారాల అభివృద్ధికి సహాయపడడానికి బదులు పెద్ద గుదిబండగా తయారైంది

ఈ సంస్థ కేంద్రీకృత పద్ధతులలో పని చేయడంవల్ల ఉక్కు కర్మాగారాల మేనేజ్‌మెంట్లలోని ఉన్నత, మధ్యస్థాయి నిర్వాహకులలో చొరవ పెరగకుండా పోవడమేకాక ఫ్యాక్టరీ స్థాయిలో నిర్ణయాలు తీసుకోవడం కూడా ఆలస్యం అయిపోతోంది.

మరొక అంశం ఏమిటంటే, హెచ్ ఎస్ ఎల్‌కు మొత్తంగా వున్న [illegible] విభాగాలు పనిచేస్తున్నప్పటికీ వాటిపై [illegible] యస్ ఎ ఐ ఎల్ యిప్పుడు భావిస్తోంది ఆ విధంగా చెయ్యడంవల్ల ఆ సంస్థలోని నిపుణులైన ఇంజనీర్లు కార్మికులకు న్యాయం చేకూరదని కూడా ఆ సంస్థ తెలిపింది

ఉక్కు ఫ్యాక్టరీలను త్వరితగతిని విస్తరింపచేయడం వాటిని సక్రమంగా పనిచేయించేందుకు ఒకే ఒక కేంద్రీకృతసంస్థ ప్రయోజనకరం కాదని కూడా యస్ ఎ ఐ ఎల్ అధికారులు ఒక సంవత్సరం అనుభవంలో నిర్ణయానికి వచ్చారు

ముతక ధాన్యాల రవాణాపై నిషేధం తొలగింపు

కరుణానిధి విమర్శ

మద్రాసు మార్చి 17

ముతక ధాన్యాల అంతర్రాష్ట్ర రవాణాను అనుమతించాలని కేంద్రం నిర్ణయించడం వల్ల రాష్ట్రంలో ఆహార సంక్షోభం ఏర్పడే ప్రమాదమున్నదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం కరుణానిధి అన్నారు

18 సోమవారం

...పార్టీ విధానం

...రంగాలలో ఎన్ని మార్పులు ... రవాణాపై కాంగ్రెసు నాయకత్వపు ... వాద ఆలోచనాధోరణిలో ... వేయటంవల్ల ... లేదనటానికి ఆ మధ్య సమావేశమయిన ... ముతక ధాన్యాలతోపాటు ... మార్కెట్లోకి వెళ్ళే ... తీర్మానాలే తార్కాణం ... ఆహార సంక్షోభయుత ... నిర్మాణంలో (మార్చి 17 ప్రజాశక్తి) ... చెప్పారు ... ఎన్నికలలో వహించిన పాత్రను గురించి లేదా ... ఫలితాన్ని గురించి పొందినజయాపజయాలపైనా ... సమగ్రమైన విధంగా లేదు. బహుశ మౌనం వహించటం ఉచితంగా కేంద్ర ... భావించారేమో!

... యు పి ఒరిస్సా రాష్ట్రాలలో, బి కె డి జనసంఘ ప్రగతి ... వంటి అభివృద్ధినిరోధక పార్టీలు సర్వశక్తులూ వడ్డి అధికారం ... రావటానికి చేసిన ప్రయత్నాలను ఓటర్లు వమ్ము చేశారు. ఆ ... ఆ రాష్ట్రాలలో మితవాదపార్టీల ప్రభుత్వం ఏర్పాటయ్యే ... ప్రమాదం నివారించబడింది. మితవాద పార్టీలను ఓడించటంలో కమ్యూనిస్టుపార్టీ గర్వించదగిన పాత్రను నిర్వహించింది ... ఈ విషయాన్ని భారత కమ్యూనిస్టు కేంద్ర కార్యవర్గం స్పష్టీకరించింది. కాగా మార్క్సిస్టుపార్టీలా అవకాశవిధానం అవలంబించి ఉంటే ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో నేడున్న బలాబలాల ... మితవాద పార్టీలు అధికారంలోకి వచ్చి ఉండేవని ఎన్నికల ఫలితాలు నిరూపిస్తున్నాయి. మార్క్సిస్టుపార్టీ సైతం తీర్మానాలలో మితవాదపార్టీల ప్రమాదాన్ని నామమాత్రంగా హెచ్చరించినా, ఆచరణలో గుడ్డి కాంగ్రెసు వ్యతిరేకతతో, విచ్ఛిన్నకర పాత్ర నిర్వహించింది. యు పి ... పుదుచ్చేరి కోయంబత్తూరులలో ఎన్నికల సర్దుబాట్లకై కమ్యూనిస్టుపార్టీ చేసిన ప్రతిపాదనలను మార్క్సిస్టుపార్టీ తిరస్కరించింది. యు.పి. ఎన్నికల ప్రచారంలో జ్యోతిబాసు ప్రసంగాలు ప్రధానంగా కమ్యూనిస్టు వ్యతిరేకతతో, కాంగ్రెసు వ్యతిరేకతతో నిండినవే. "కమ్యూనిస్టు కాంగ్రెసు అభ్యర్థులను మినహాయించి ఎవరికైనా ఓటు చేయండి" అని జ్యోతిబాసు నినాదం అంతరార్థం ఏమిటి? ఒకవేళ కాంగ్రెసుకు యు పి. లో ప్రత్యామ్నాయ శక్తిగా తమ బలం పెరిగిందని మార్క్సిస్టుపార్టీ భావించిందా?

యు. పి, ఒరిస్సా మణిపూర్ ఎన్నికలలో కాంగ్రెసు ... కమ్యూనిస్టుపార్టీ పరిమిత ఎన్నికలసర్దుబాట్లు చేసుకున్నా ... మార్క్సిస్టుపార్టీ ఆరోపిస్తున్నట్టు "కాంగ్రెసుపార్టీ దుష్టచరిత్ర ... అభివృద్ధి నిరోధక పార్టీని" కమ్యూనిస్టుపార్టీ ఎన్నడూ ... చెప్పలేదని అనుభవం ఘోషిస్తున్నది. కాంగ్రెసు ... దుష్టచర్యలను తప్పుపట్టటమే కమ్యూనిస్టుపార్టీ ధ్యేయ ... బెంగాల్ జూట్ కార్మికుల సమ్మె, బొంబాయి జౌళి కార్మికుల సమ్మెలకు నాయకత్వంవహించటంగాని, లేదా గుజరాత్ లో ... ప్రజాఉద్యమంలో పాల్గొనడంగాని సాధ్యమేనా? బొంబాయి, కోయంబత్తూరు ఉపఎన్నికలలో పుదుచ్చేరి ఎన్నికలలో కాంగ్రెసును ప్రతిఘటించి ఓడించటం అంతకంటే సాధ్యమయ్యేదికాదు.

మితవాద అభివృద్ధినిరోధక పార్టీలను ఓడించటంలోనూ వామపక్ష ప్రజాతంత్ర శక్తుల కూటమిలోకి కాంగ్రెసులోని అభివృద్ధి కాముకులను కలుపుకు వచ్చినపుడే దేశాన్ని ముందంగా అభివృద్ధివైపు తీసుకెళ్ళటం సాధ్యమన్న కమ్యూనిస్టుపార్టీ విధానం పరిపూర్ణమైనదేనని ఎన్నికలు నిరూపించాయి. కాగా గుడ్డి కాంగ్రెసు వ్యతిరేకతతో అవకాశ విధానాలను అవలంబించిన మార్క్సిస్టుపార్టీ సోషలిస్టుపార్టీలను సైతం ఇతర మితవాద పార్టీలనుతిరస్కరించినట్లే ఓటర్లు తిరస్కరించారు

అదేసందర్భంలో ఎన్నికల వాగ్దానాలను అమలుపరచడంలో కాంగ్రెసు ఘోర వైఫల్యం పొందిన కారణంగా 1971,72 ఎన్నికలలో లాగా కాంగ్రెసుకు ఆ స్థాయిలో మద్దతు ప్రకటించటానికి ఓటర్లు నిరాకరించారు. మితవాద అభివృద్ధి నిరోధకులతో సిగ్గు విడిచి పొత్తుకలసినచోట అదే కాంగ్రెసును ఓడించారుకూడ

ప్రజల చైతన్యంలో వస్తున్న మార్పును, అనేక కార్మిక పోరాటాలలో వ్యక్తమవుతున్న ఐక్య కార్యాచరణ (కాంగ్రెసు వెలుపల ఉన్న కార్మికులలో సహా) ఎన్నికలఅనుభవాలనుండి తగిన గుణపాఠాలు తీసుకోవటంద్వారా మార్క్సిస్టుపార్టీ నాయకత్వం ఇప్పటివరకు అనుసరించిన అవకాశవిధానానికి స్వస్తిచెప్పి వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకు దోహదం చేయాలని కమ్యూనిస్టుపార్టీ, [illegible] కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం ముఖ్యమైన సమావేశంలోనైతం అట్టి వైఖరిని పునరుద్ఘాటించింది.

కమ్యూనిస్టుపార్టీకి, యువజన సమాఖ్యకు పెండ్లికానుకలు

ఉల్లిపల్లి మార్చి 17

కృష్ణాజిల్లా దివితాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దోనేపూడి దత్త ... కుమారుడు అశోక్‌కుమార్‌కు కృష్ణ ... కుమారితో ఈనెల 1వ వివాహం జరిగిన సందర్భంగా కమ్యూనిస్టుపార్టీకి రు 116 తాలూకా యువజన సమాఖ్యకు రు. 58 కానుకగా ఇచ్చారు.

శ్రీ ... రామకృష్ణ ప్రసాద్, ... వివాహం యీనెల 15 న జరిగిన సందర్భంగా వధువు తండ్రి శ్రీ ... తాలూకా కమ్యూనిస్టుపార్టీకి రు. 200 తాలూకా యువజన సమాఖ్యకు రు. 58 కానుకగా యిచ్చారు.

మంత్రివరంనుంచి ఉపసంహరణకు ఆదేశం

మణిపూర్ ఎస్. పి. చే

ఇంఫాల్ మార్చి 18

మణిపూర్ లో శ్రీ అలిముద్దీన్ నాయకత్వాన మంత్రి వర్గం నుంచి తక్షణమే వైదొలగవలసిందిగా తమ పార్టీ ప్రతినిధి శ్రీ ... కుమార్ ... ఆదేశించటం జరిగిందని రాష్ట్ర సోషలిస్ట్ పార్టీ అధ్యక్షుడు ... సింగ్ తెలియచేశారు

రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం యీ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు.

అయితే యునైటెడ్ లెజిస్లేటర్ పార్టీకి తమ పార్టీ మద్దతు కొనసాగుతుందని ఆయన చెప్పారు.

బీహార్ పట్టణంలో కర్ఫ్యూ : కాల్పులు

ఇద్దరి మృతి; అనేకమందికి గాయాలు: పాట్నాలో విద్యామంత్రి ఇంటివద్ద ఘర్షణ

పాట్నా మార్చి 18

పశ్చిమ చంపారన్ జిల్లా కేంద్రమైన బెత్తయ్యాలో విద్యార్థుల ఆందోళన దృష్ట్యా నేటి సాయంత్రంనుండి రేపు ఉదయంవరకు కర్ఫ్యూ విధించినట్లు అధికార వర్గాలు తెలిపాయి

అంతకుముందు విద్యార్థులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు చనిపోయారు చాలామంది గాయపడ్డారు విద్యార్థి సమూహం ఇక్కడి కలెక్టరేట్‌ను ఘెరావ్ చేసినపుడు జరిగిన ఘర్షణలో పోలీసులకుకూడా రాళ్ళ దెబ్బలు తగిలాయి

రాష్ట్ర ఛాత్ర సంఘర్ష మోర్చా ఆ ఘెరావ్‌ను నిర్వహించింది తమ డిమాండ్ల సాధనకై రాష్ట్రవ్యాపిత ఆందోళనలో భాగంగా వారీ కార్యక్రమం సాగించారు

విద్యామంత్రి యింటివద్ద బాష్పవాయు ప్రయోగం

పాట్నాలో విద్యామంత్రి శ్రీ విద్యాకర్ కవి నివాస గృహాన్ని చుట్టుముట్టిన విద్యార్థులపై అనేక రౌండ్లు బాష్పవాయు షెల్సు ప్రయోగించి లాఠీచార్జీ చేశారు

అంతకుముందు ప్రదర్శకులను కలుసుకోడానికి శ్రీ కవి ... దాదాపు 12మంది పోలీసులకు రాళ్ళదెబ్బలు తగిలాయి

సెక్రెటేరియట్ ప్రదీప్ ఇండియన్ నేషన్ ఆర్యావర్త వంటి పత్రికల కార్యాలయాలపై విద్యార్థులు దాడులు చేశారు. బీహార్ అసెంబ్లీ ఆఫీసు ఆవరణలోని కారును దగ్ధంచేశారు. తమ కార్యకలాపాలను తగినంతగా ప్రచురించనందుకు నిరసనగా యీ దాడులు జరిపామని మోర్చా ప్రతినిధి చెప్పారు.

పాట్నాలో నిషేధాజ్ఞలు

సోమవారం అసెంబ్లీని ఘెరావ్ చేయాలని విద్యార్థులు కొన్ని ప్రతిపక్షాలు నిర్ణయించిన దృష్ట్యా పాట్నాలో సెక్షన్ 144 కింద నిషేధాజ్ఞలు విధించారు.

లక్నోలో ప్రశాంతత

లక్నో మార్చి 18

ఖార్‌గంజ్ ప్రాంతంలో స్వల్పఘర్షణలు తప్ప లక్నోలో నేడు పరిస్థితి ప్రశాంతంగా ఉందని అధికారులు ప్రకటించారు

కొద్దిగంటలపాటు ఎత్తివేసిన కర్ఫ్యూను నేటి సాయంత్రం తిరిగివిధించారు. ఘర్షణలు జరిగిన ప్రాంతాల్లో, మరికొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించడం జరిగింది

జూనియర్ డాక్టర్ల చర్చలు

హైదరాబాద్ మార్చి 18

జూనియర్ డాక్టర్ల ప్రతినిధులు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆరోగ్య మంత్రి శ్రీ కె రాజమల్లుతో జరిపిన చర్చలవల్ల ఎటువంటి పరిష్కారం కుదరలేదు

జూనియర్ డాక్టర్ల స్టైపెండ్‌లను నామమాత్రంగా పెంచుతామని చెప్పడం మినహా ఇతర డిమాండ్లపై ప్రభుత్వం ముందుకు రావటంలేదని డాక్టర్ల ప్రతినిధి అన్నారు

అందువల్ల న్యాయమైన కోర్కెల సాధనకు ఆందోళనను తీవ్రతరం చేయటం మినహా మరో మార్గం తమకు లేదన్నారు

పాకిస్తాన్ మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ

లాహోర్ మార్చి 18

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ వచ్చే సమావేశం తర్వాత మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించడం జరుగుతుందని ప్రధానమంత్రి భుట్టో నేడిక్కడ ప్రకటించారు.

రావల్పిండి వెళ్ళేముందు విలేకరులతో మాట్లాడుతూ మార్పుల వివరాలను తెలియచేయలేనన్నారు

మార్చి 26 వ ప్రారంభమయ్యే జాతీయ అసెంబ్లీ సమావేశం రెండు, మూడు వారాలు జరుగుతుంది.

జపాన్‌లో పెట్రోలియం ధరల పెంపు

టోక్యో, మార్చి 16

పెట్రోలియం ఉత్పత్తుల ధరలను జపాన్ ప్రభుత్వం నేడు కిలో లీటర్‌కు సరాసరిన 80 డాలర్లు పెంచింది.

50 కి పైగా అత్యవసర పారిశ్రామిక ముడి పదార్థాలూ దాదాపు 150 వినియోగ సరకుల ధరలను స్తంభింప జేసింది. ధరల స్తంభన మూడునెలలుంటుంది. ద్రవ్యోల్బణం నూనెసంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం తెలిపింది.

బడా వ్యాపారులకు లొంగుబాటు

పెట్రోలియం ధరలు పెంచడంతో ప్రధాని తనాకా ప్రభుత్వం బడా వ్యాపారుల ఒత్తిడికి లొంగిపోయిందని ... విలేకరి రాస్తున్నారు

అయితే ఈ పెంపు తమ అంచనా కంటే చాలా తక్కువగా ఉందని బడా వ్యాపారవర్గాలు అసంతృప్తి ... నూనె సంక్షోభాన్ని తగిన విధంగా పరిష్కరించకపోతే దేశ ఆర్థిక జీవనమే దెబ్బతింటుందని వారు హెచ్చరిస్తున్నారు.

హైదరాబాదులో సాంస్కృతిక కార్యక్రమాలు

అధికార భాషగా తెలుగు ప్రవేశపెడుతున్న దృష్ట్యా

హైదరాబాదు మార్చి 18

ఉగాది పండుగ నాటినుండి అంటే మార్చి 24 వ తేదీనుండి 30 వ తేదీవరకు హైదరాబాద్‌లో అఖిల భారత స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేస్తుంది ఆ రోజునే రాష్ట్రంలో తెలుగు అధికార భాషగా ప్రవేశపెట్టబడుతుంది

మార్చి 4 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు యీ సందర్భంగా జరిగే ఉత్సవాన్ని ప్రారంభిస్తారు శాసనమండలి చైర్మన్ శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహిస్తారు

ఈ ఉత్సవాలలో యావద్భారతానికి అంటే మద్రాసు, పూనా ఢిల్లీ గోవా వగైరా వివిధ ప్రాంతాలకుచెందిన సాంస్కృతిక దళాలు కార్యక్రమాలను ప్రదర్శిస్తాయి

తెలుగు సాంస్కృతికి చెందిన ప్రాచీన సాహిత్యం సంగీతం చిత్రలేఖనం, భరత నాట్యం, నాటకం జానపద కళలు వగైరా వివిధ అంశాలను ప్రదర్శించేందుకై కృషి జరుగుతున్నట్లు విద్యా సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ యం వి. కృష్ణారావు పత్రికల వారికి చెప్పారు

ఎరువుల ఉత్పత్తి ఆవశ్యకత

డా. నార్మన్ ఇ. బోర్లాగ్ అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 16

జనాభా పెరుగుదలకనుగుణంగా భారత దేశంలో ఆహారోత్పత్తి పెరగాలంటే ఎరువుల ఉత్పత్తిని పెంచుకోవాలని ప్రముఖ వ్యవసాయ శాస్త్రజ్ఞుడు డా నార్మన్ ఇ బోర్లాగ్ అభిప్రాయపడ్డారు

ప్రధానితో బోర్లాగ్ నిన్న జరిపిన చర్చల్లో పై అభిప్రాయం వెల్లడైంది

పంపు సెట్లకుగాను రైతులకు డీజిల్ ఆయిల్‌ను సరఫరా చేయవలసిన ఆవశ్యకతను గురించికూడా ఆయన శ్రీమతి ఇందిరా గాంధీకి చెప్పారు.

బోర్లాగ్ దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారు ఉత్తరప్రదేశ్, పంజాబ్ హర్యానాల్లో ఎరువుల కొరత విపరీతంగా ఉందన్నారు. డీజిల్ ఆయిల్ కొరతకూడా బాగా ఉంది

1972 లో 95 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతిచేసుకోగలిగిన భారత్‌కు నేడు ఆహారధాన్యాల నిల్వలు తగ్గినందువల్ల ఈ రెండు సంవత్సరాలలోనూ కరువే ... కారణమని ఆయన చెప్పారు.

వాతావరణం అనుకూలంగా ఉన్నదృష్ట్యా ఈ సంవత్సరం ఆహారోత్పత్తి ఎక్కువగా ఉండగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

74 వేల మంది తరలింపు

న్యూఢిల్లీ, మార్చి 16

ఇప్పటికి 74020 మంది పాక్ యుద్ధ ఖైదీలను, పౌరులను స్వదేశం తరలించారు.

పాకిస్తాన్‌లోని లక్ష 10 వేల మంది బెంగాలీలను బంగ్లాదేశ్‌కు తరలించడం జరిగిందని పాక్ రేడియో తెలిపింది

మూడు నెలల పాటు నూనెధర స్తంభన

నూనె ఉత్పత్తి దేశాల నిర్ణయం

న్యూయార్కు మార్చి 17

వచ్చే మూడునెలలవరకూ నూనె ధరల స్తంభనను అమలుపరచాలని నిన్న వియన్నాలో సమావేశమైన నూనెను ఉత్పత్తిచేసే దేశాలు నిర్ణయించాయి

పారిశ్రామిక దేశాలు ద్రవ్యోల్బణాన్ని అరికట్టేందుకు కృషిచేసే పక్షంలో వాటికి సహాయపడడానికి గాను మూడునెలలపాటు నూనె ధరలను స్థిరంగా ఉంచుతామని ఇరాన్ ఆర్థికమంత్రి అన్నారు ఈ దేశాలు ఆవిధంగా ధరల స్తంభనకు అంగీకరించడం ఇది రెండవసారి అని ఆయన తెలిపారు

ఆంధ్ర-మహారాష్ట్రల మధ్య కొత్త బస్సు రూటు

హైదరాబాదు మార్చి 18

ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర మధ్య ఎక్కువగా రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకై ఉభయ రాష్ట్రాలమధ్య అంతర్రాష్ట్రీయ బస్సు రూట్లు నెలకొల్పేందుకై అంగీకారం కుదిరింది

హైదరాబాదు షిరిడీ మహారాష్ట్ర మధ్య, ఆదిలాబాదు మీదుగా నాగపూర్ నుండి కిన్వట్‌వరకు కొత్తబస్సురూట్లు ఏర్పాటు చేయాలని రవాణా అధికారుల మధ్య జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఒప్పందం కుదిరింది

రాష్ట్రాలమధ్య బస్సుసర్వీసునిర్వహించేందుకై పై రూటును ఉభయ రాష్ట్రప్రభుత్వాలు యింకా ధృవీకరించవలసివుంది

ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రాంతంలో నిషేధాజ్ఞలు

హైదరాబాద్ మార్చి 16

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణ సమీపంలోవున్న రోలింగ్‌స్టేషన్ సరిహద్దులోవున్న ప్రాంతంలో హైదరాబాద్ కమిషనర్ నేడు నిషేధాజ్ఞలు జారీచేశారు

ఈ ఉత్తరువులు రేపు ఉదయం గం॥ 6ల నుండి ఈనెల 24వ తేదీ ఉదయం వరకూ కొనసాగుతాయి

విద్యార్థులపై భూస్వాముల దాడి

వరంగల్, మార్చి 18

వరంగల్లు తాలూకా భూస్వాములు యీనెల 12 న స్థానిక కాంగ్రెసు గూండాలతో కలిసి విద్యార్థులపైన దాడి చేశారు. [illegible]తంగా విద్యార్థులు గాయపడ్డారు

దొంగ నిల్వలకు వ్యతిరేకంగా 21న ప్రదర్శన

కలకత్తా మార్చి 21

దొంగ నిల్వలకు వ్యతిరేకంగా యీ నెల 21 న రాష్ట్ర శాసనసభ ముందు ప్రదర్శన జరపాలని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం నిర్ణయించింది.

రాష్ట్రంలో ... ఈ సమావేశం తీవ్ర ఆందోళనను వ్యక్తపరిచింది. 3 6 లక్షల టన్నులబియ్యం ప్రభుత్వానికి సరఫరా చేయడానికి లిఖిత పూర్వకంగా ఒప్పందం కుదుర్చుకున్న రైసుమిల్లు యజమానులు ఈ ఒప్పందాన్ని బాహాటంగా ఉల్లంఘించి ద్రోహం చేస్తున్నారని సమావేశం ప్రకటించింది.

కాబట్టి రాష్ట్రంలో వివిధ స్థాయిల్లో దొంగ నిల్వల వెలికితీత ఉద్యమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర కమ్యూనిస్టు కార్యవర్గం పిలుపునిచ్చింది

లెనినిస్టు విధానానికి తిరుగులేని విజయం

అంతర్జాతీయ పరిణామాలపై బ్రెజ్నేవ్

మాస్కో, మార్చి 16

ప్రచ్ఛన్న యుద్ధంనుండి అంతర్జాతీయ ఉద్రిక్తతల సడలింపువైపు మరియు భిన్న సామాజిక వ్యవస్థలమధ్య శాంతియుత సహజీవనం అన్న సూత్రాల నిలదొక్కుకోవడం "సోవియట్ కమ్యూనిస్టుపార్టీ లెనినిస్టు విదేశాంగ విధానానికి తిరుగులేని విజయం" అని ప్రధాన కార్యదర్శి లియొనిద్ బ్రెజ్నేవ్ అన్నారని టాస్ తెలిపింది

కజకస్తాన్ వీర్య సేద్యం 20 వ వార్షికోత్సవ సందర్భంగా రాజధాని అల్మా అటాలో నిన్న ఆయన ప్రసంగించారు

సోవియట్ విదేశాంగ విధానం అద్భుతమైన అంతర్జాతీయ వాద విధానమన్నారు మిత్రులు "సోదర పార్టీలూ సోషలిస్టు దేశాల ప్రజలతో" సన్నిహిత పరస్పర సంబంధాల ద్వారా విధానం సాగిస్తున్నా మన్నారు

"మనం మన పంథాలో కొనసాగాలి ప్రపంచ ప్రజానీకంలో పెద్ద భాగమైన సోవియట్ ప్రజానీకమంతా మన విదేశాంగ విధానాన్ని బలపరుస్తున్నారు ఎందుకంటే అది మహోన్నత ఆశయాలు శాంతి భద్రతలను బలోపేతం చేసి సకల ప్రజల స్వేచ్ఛ పురోగమనానికి తగిన పరిస్థితులేర్పరుస్తుంది అన్ని దేశాల ప్రజలకు ఎంతో అది తోడ్పడుతుంది

వలస రాజకీయ వ్యాఖ్యాత నేడు అన్నారు.

ఉద్రిక్తత, యుద్ధాలపై పెత్తనం చేస్తున్న మరో పాచికలు శాంతి వైపు ఆసియా దేశాల పురోగతిని ఆపి, నిజమైన సమష్టి భద్రతా వ్యవస్థఏర్పాటును అడుకొనేందుకు మరో యత్నాన్ని ... సూచిస్తోం దన్నారు

అమెరికాకు చైనా మావో ఆమోద ముద్ర

న్యూఢిల్లీ మార్చి 18

గార్షియా దీవిలో సైనిక సావరంఏర్పరిచే ముందు చైనా మావో ఆమోదముద్ర అమెరికా తీసుకుందని సోవియట్ వార్తా

హైదరాబాద్ స్పెషల్ ఆఫీసర్‌కు శ్రీ మహేంద్ర విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 16

స్థానిక అంబర్ పేట మల్లేపల్లి ... హౌసింగ్ బోర్డునుండి అద్దెదారుల పక్షాన రొమ్మాలు చేసే ఇళ్ళపై అద్దెను విపరీతంగా పెంచటం జరిగిందని శాసనమండలి సభ్యులు శ్రీ కె యల్ మహేంద్ర నిన్న హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్‌ను కలుసుకొని తెలియచేశారు

రెంట్ కంట్రోల్ యాక్టు కింద అద్దె పెంపుకు యిచ్చిన అనుమతికి అనుగుణంగా ఎన్ను హెచ్చింపు వుండాలని ఆయనకోరారు

ఇళ్ళలో నివసిస్తున్న వారి వద్ద పన్ను వసూలు చేసే నిర్బంధ చర్యను ప్రవర్తింపచేయాల్సింది కూడా స్పెషల్ ఆఫీసరు దృష్టికి ఆయన తీసుకవచ్చారు.

అద్దె పెంపుదలను తిరిగి పరిశీలిస్తామని, సక్రమంగా ప్రవర్తింపవలసిందిగా సిబ్బందికి ఆదేశాలు యిస్తామని స్పెషల్ ఆఫీసరు శ్రీ మహేంద్రకు హామీ యిచ్చారు.

గార్డుల ఆందోళన విరమణ

న్యూ ఢిల్లీ, మార్చి 16

మార్చి 10 వ తేదీనుండి జరుపుతున్న నిరవధిక [illegible] విరమించుకోవాలని ఆలిండియా గార్డ్స్ కౌన్సిల్ నిర్ణయించింది.

రైల్వే శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మహమ్మద్ షఫీ ఖురేషీతో కౌన్సిల్ నాయకులు జరిపిన చర్చల ఫలితంగా ఆందోళన విరమించాలని నిర్ణయించారు.

స్వరణ్ సింగ్ అల్జీర్స్ పయనం

న్యూఢిల్లీ, మార్చి 16

అలీనదేశాల సమన్వయ బ్యూరో సమావేశంలో పాల్గొనేందుకు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేతృత్వాన మండలి అల్జీర్స్ బయలు దేరివెళ్ళారు

బయలుదేరేముందు విలేకరులతో మాట్లాడుతూ అలీనదేశాల విదేశాంగమంత్రుల సమావేశం ఏర్పాటుపై మూడురోజుల బ్యూరో సమావేశం చర్చిస్తుందని అన్నారు అంతర్జాతీయ ద్రవ్యసంక్షోభం ఆర్థిక పరిస్థితిని కూడా ఏదో ఒకరూపంలో చర్చకు వస్తుం దన్నారు

కొత్త వైద్యకళాశాలల నిషేధానికి చట్టం

న్యూఢిల్లీ మార్చి 16

ప్రమాణాలు తక్కువగా ఉన్న కొత్త వైద్య కళాశాలల స్థాపనను చట్టం ద్వారా నిషేధించి దేశంలోని యితర కళాశాలలన్నిటిని క్రమబద్ధం చేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ యోచిస్తోంది

భారత వైద్య మండలి అధ్యక్షుడు శ్రీ శాంతిలాల్ షేక్ నేడీ విషయం ప్రకటించారు

ప్రజారోగ్యానికి సంబంధించి వైద్య విద్య ప్రయోజనాలు కాపాడే విషయంలో నిర్దిష్ట ప్రతిపాదనలు సమర్పించేందుకు ఆరోగ్య మంత్రిత్వశాఖ వర్కింగ్ గ్రూపును నియమించింది

గత కొద్ది సంవత్సరాలుగా కొన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఎంత ఖర్చు చేసినా పెద్ద మెరుగుదల ఏమీ కనిపించలేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ జట్టు ఫైనల్స్‌కు చేరిక

లక్నో మార్చి 16

[illegible] నిర్వహిస్తున్న అఖిల భారత ఫుట్‌బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు ఉత్తర ప్రదేశ్ జట్టును ఓడించి ఫైనల్స్‌కు చేరుకుంది

ఆంధ్రప్రదేశ్ కర్ణాటక జట్ల మధ్య రేపు ఫైనల్స్ జరుగుతుంది. ఒరిస్సా జట్టును ఓడించి కర్ణాటక జట్టు ఫైనల్స్‌కు చేరుకుంది

గుజరాత్ విద్యార్థులకు అభినందనలు

జయప్రకాష్ ప్రకటన

పాట్నా, మార్చి 16

గుజరాత్ శాసనసభను రద్దు చేయించటంలో గుజరాత్ విద్యార్థులు విజయం సాధించటం పట్ల సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాష్ నారాయణ్ నేడిక్కడ ఒక ప్రకటనలో విద్యార్థులను అభినందించారు

ఏమాత్రం వివేకంవున్న ప్రభుత్వమైనా ప్రతిష్టకోసం ప్రాకులాడకుండా ఈ పని ఎప్పుడో చేసివుండేది శాసనసభ రద్దు డిమాండ్‌కు ప్రజల డిమాండ్‌కు పూర్తి మద్దతు వుంది అని ఆయన అన్నారు

ఐ. యల్. టి. డి. కార్మిక నాయకుడు శ్రీ వెంగయ్య మృతి

గుంటూరు, మార్చి 17

ఆంధ్రప్రదేశ్ ఐ యల్ టి డి కంపెనీ వర్కర్సు యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ దాసి దినవెంగయ్య యీ నెల 15 వ తేదీ మధ్యాహ్నం గుంటూరు జిల్లా ఆస్పత్రిలో మరణించారు. శ్రీ వెంగయ్య కొంతకాలంగా క్షయవ్యాధితో బాధపడుతున్నారు.

మృతదేహాన్ని నిన్న సాయంత్రం 4-30 గంటలకు శ్మశానానికి తీసుకొనివెళ్ళారు. రెండువేలమంది కార్మికులు ... అంత్యక్రియలలో పాల్గొన్నారు

ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రదేశ్ ఐ యల్ టి డి కంపెనీ వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ యల్ నరసింహారావు, కార్యదర్శి శ్రీ బొనిగల ... శ్రీ కట్టా ... శ్రీయుతులు ... రామయ్య, ... కోటయ్య మాట్లాడుతూ శ్రీ వెంగయ్య జీవిత విశేషాలను పేర్కొని, "కార్మిక వర్గం మరింతగా ఐక్యత సాధించుటకు దీక్ష వైకొని ఆ నాయకుని ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళేందుకు దీక్ష బూనదాం" అన్నారు.

శ్రీ వెంగయ్య వయస్సు 51 సంవత్సరాలు వీరికి భార్య ఒక కుమార్తె కుమారుడు వున్నారు.

జనసంఘ్ అభ్యర్థిగా సుబ్రహ్మణ్యన్‌స్వామి

న్యూఢిల్లీ, మార్చి 18

ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యన్ స్వామిని యు పి శాసనసభా నియోజక వర్గం నుండి రాజ్యసభకు జరిగే ఎన్నికల్లో జనసంఘ్ తన అభ్యర్థి గా ప్రకటించింది.

నెహ్రూ అక్షరాస్యుల అవార్డుల ప్రదానం

ఉపరాష్ట్రపతి చే

న్యూఢిల్లీ మార్చి 16

దేశంలో అక్షరాస్యుల సంఖ్యను పెంపు చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ జనాభా పెరుగుదలతో సమానంగా అక్షరాస్యుల సంఖ్యను పెంపు చేయటంలో వయోజన విద్యా సంస్థలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ఉపరాష్ట్రపతి శ్రీ జి యస్ పాఠక్ నేడిక్కడ చెప్పారు

నెహ్రూ అక్షరాస్యత అవార్డు ఉత్సవంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

దేశంలో నిరక్షరాస్యతను నిర్మూలించటం అనేక ఇబ్బందులతో కూడుకొనివుంది. ఈ కృషిలో పాల్గొంటున్న సంస్థలకు అన్ని విధాల ప్రోత్సాహాన్ని ఇవ్వాలి అని ఆయన అన్నారు

వయోజన విద్యారంగంలో బహుముఖ సేవలు చేసినందుకుగాను 1972 సంవత్సరానికి శ్రీ యస్ యస్ మెహతా ... శ్రీ ఆర్ యం చెటసింగ్‌లకు నెహ్రూ అక్షరాస్యత అవార్డులను ఉపరాష్ట్రపతి బహూకరించారు

మన దేశంలో 3 8.4 కోట్లమంది నిరక్షరాస్యులు వున్నారు ప్రపంచం మొత్తంలో గల నిరక్షరాస్యులలో దాదాపు సగంమంది మన దేశంలోనే వున్నారు అని ఆయన తెలిపారు

"సమ్మెలు, లాకౌట్లకు ప్రత్యామ్నాయం"పై గోష్ఠి

విశాఖపట్నం మార్చి 16

సమ్మెలకు లాకౌట్లకు స్వస్తిచెప్పవలసిందిగా రాష్ట్రపతి శ్రీ వి వి గిరి చేసిన విజ్ఞప్తికి ఐ యన్ టి యు సి సహా ట్రేడ్‌యూనియన్ నాయకులనుండి అనుకూలమైన సమాధానం "సమ్మెలకు, లాకౌట్లకు ప్రత్యామ్నాయం" అనే అంశంపై రెండురోజులపాటు ఏర్పాటు చేయబడిన గోష్ఠిలో లభించలేదు.

సమ్మెలకు స్వస్తి చెప్పవలసిందిగా బలహీనవర్గాలను కోరడంలో ఔచిత్యంలేదని ఆంధ్రప్రదేశ్ ఐ యన్ టి యు సి నాయకుడు శ్రీ టి యస్ మల్లికార్జునరావు అన్నారు

ధరలపై పరిమితి విధించకుండా సమ్మెలను మానుకోవలసిందిగా ప్రభుత్వం ఎలా అడుగుతోందని ఆయన ప్రశ్నించారు

కార్మికులకీ యజమానికీ మధ్య ఏకత్వం లేదని కార్మికమంత్రి అనగా యీ సమాజంలో అది సాధ్యం కాదనీ సోషలిస్టు సమాజంలోనే అది సాధ్యమనీ ఆయన అన్నారు

సమ్మెలకు ప్రత్యామ్నాయం సంప్రతింపుల యంత్రాంగమేననీ, అయితే ... విముఖత కలిగించేంతగా ... ఆలస్యం చేస్తాయ[illegible] స్వంత ఉద్యోగులకే సంప్రతింపుల యంత్రాంగాన్ని ఏర్పాటుచేయ నిరాకరించడం సరికాదనీ ఆయన అన్నారు.

కొచ్చిన్ రేవులో ఆయిల్ నిల్వచేసే కేంద్రం

కొచ్చిన్ మార్చి 16

కొచ్చిన్ రేవులో రు.8.4 23కోట్లవ్యయంతో ఆయిల్‌ను నిల్వచేసే కేంద్రాన్ని నెలకొల్పనున్నారు. కేంద్రప్రభుత్వం ఆమోదం లభించిన 40 నెలల లోపుగా ఈ కేంద్రం నిర్మించబడుతుంది.

పోర్టు ట్రస్టు అధ్యక్షుడు శ్రీ ఎం కె కె నంబియార్ గత రాత్రి పత్రికలవారికి పై విషయాన్ని తెలియచేశారు.

వ్యాఖ్యలు-విమర్శలు

ఓవర్ టైమ్ ఎలవెన్సులు

1972 73లో కేంద్ర ప్రభుత్వ శాఖలలోను యితర సంస్థలలోను చెల్లించిన ఓవర్ టైమ్ ఎలవెన్సులు రు 51 కోట్లను మించి ఉన్నవని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి శ్రీ కె ఆర్ గణేశ్ రాజ్యసభలో తెలియజేశారు

ఓవర్ టైమ్ ఎలవెన్సుల చెల్లింపు ఒక పెద్ద కుంభకోణంగా తయారైందనీ, ఈ పద్ధతి అనేక అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తున్నదని విమర్శలు సభ్యులు చేసినవిమర్శలలో యథార్థం లేకపోలేదు

కేంద్రమంత్రి శ్రీ గణేశ్ రాజ్యసభలో యిచ్చిన వివరాల ప్రకారం రక్షణ సంస్థల సిబ్బంది, రైల్వే ఉద్యోగులు, తంతి తపాలా ఉద్యోగులకు ఎక్కువ మొత్తాలలో ఇట్టి అలవెన్సులు యిస్తున్నట్టు తెలుస్తోంది. వివిధ మంత్రిత్వ శాఖలలోని పారిశ్రామిక సిబ్బందికి మాత్రమే ఓవర్‌టైము అలవెన్సులు చెల్లించుతున్నట్లు ఆయన తెలియచేశారు. నిరంతరాయంగాఉత్పత్తి సాగించవలసిన రక్షణ సామాగ్రి ఫ్యాక్టరీలు నిరంతరాయంగా నడిచే రైల్వే, తంతి తపాలా మున్నగుశాఖలలో కొంతమేరకు ఓవర్ టైము పద్ధతి అనివార్యంకావచ్చు కానీ ఉత్పత్తియేతరశాఖలలో, సంస్థలలో ఓవర్ టైము ఎలవెన్సులపద్ధతి అనివార్యం కాదు

జాతీయం చేయబడిన బ్యాంకులలో సుమారు రు 12 కోట్లకు పైగా ఓవర్ టైము చెల్లించబడినట్లు మంత్రి తెలిపారు స్టేట్ బ్యాంకు వంటి బ్యాంకులలో ఓవర్ టైము ఎలవెన్సులు దుర్వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంది.

ఉదాహరణకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మేనేజిమెంటు ఉద్యోగుల సంఘాలను విభజించి పాలించడానికి పెంపుడు సంఘాలను పోషించడానికి ఓవర్ టైము ఎలవెన్సులను ఒక ప్రధాన సాధనంగా చేసుకొన్నదని నిర్దిష్ట ఆరోపణ ఉన్నాయి

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్‌లో ఓవర్ టైము ఎలవెన్సులు 1967లో 5 లక్షలుంటే 1969లో 15లక్షలకు 1972 నాటికి రు 53 లక్షల 73 వేలకు పెరిగి పోయాయి

1969లో మేనేజిమెంటు ఉద్యోగుల సంఘాన్ని చీల్చి పోటీసంఘం పెట్టింది. అప్పటినుండి ఓవర్ టైము ఎలవెన్సులు హనుమంతుని తోకమాదిరి పెరిగిపోవడం మొదలైంది. అనేక బ్రాంచి మేనేజర్లు ఓవర్ టైము ఎలవెన్సులు ఈ విధంగా పెరిగి పోతున్నందుకు మొత్తుకుంటున్నప్పటికీ హెడ్ ఆఫీసు నుండి ఓవర్ టైమ్ ఎలవెన్సులు చెల్లించవలసిందే నంటూ ఆదేశాలు రావటంతో అవసరానికి మించి ఓవర్ టైముఎలవెన్సులు చెల్లించిన ఉదాహరణలు అనేకం ఉన్నాయి

ధారాళంగా ఓవర్ టైము అలవెన్సుల చెల్లింపుగురించి ఒక చలోక్తి వాడుకలో ఉన్నది

ఆఫీసుకు హాజరైనందుకు జీతం పనిచేసినందుకు ఓవర్ టైము" అని ! నిజాయితీతో కష్టపడి పనిచేసే ఉద్యోగులకు నిజంగా ఉద్యోగుల ప్రయోజనాలను రక్షించుతున్న ఉద్యోగుల సంఘాలకు అరిష్టదాయకంగా పరిణమిస్తున్న అనేకఅవాంఛనీయపోకడలకు దారితీస్తున్న ఈ ఓవర్ టైమ్ అలవెన్సుల గురించి ప్రభుత్వం పరిశీలన జరపడం అవసరం

అవసరంగా పెరుగుతున్న పనికి అనుగుణ్యంగా అదనంగా ఉద్యోగులను నియమించడం ద్వారా ఉద్యోగావకాశాలను పెంచడం మరింత ఉచితంకాగలదేమో పరిశీలించవలసివున్నది

ముఖ్యంగా ప్రభుత్వ రంగంలో కనీస పని ప్రమాణాలను పెంపొందించవలసిన కర్తవ్యం గురించి చైతన్యయుతంగా పనిచేసే ఉద్యోగుల సంఘాలు ఆలోచించవలసిన అవసరం ఉంది.

అగ్నిప్రమాదాల్లో 5.25 లక్షల ఆస్తి నష్టం

ఇద్దరు స్త్రీల దుర్మరణం

హైదరాబాద్ మార్చి 16

గత రెండు రోజులుగా విశాఖపట్నం, గుంటూరు, శ్రీకాకుళం, కడపజిల్లాలలో సంభవించిన అగ్నిప్రమాదాల్లో రు. 5.25 లక్షల ఆస్తినష్టం జరిగింది. ఇద్దరు స్త్రీలు 48 గృహాలు అగ్నికి ఆహుతయ్యాయి.

గత బుధవారం విశాఖపట్నంజిల్లా గ్రహవతి అగ్రహారంలో జరిగిన అగ్నిప్రమాదంలో గ్రామంలో [illegible] అన్నీ భస్మీపటలమైపోయాయి. ఒక స్త్రీ మరణించింది. 48 గృహాలు మంటల్లో కాలిపోయాయి. 2 లక్షల ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేయబడింది.

తెనాలి పట్టణం శివార్లలోని సుల్తాన్ బాగ్‌లో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో 60 ఇండ్లు దగ్ధమైపోయాయి. లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగింది.

శ్రీకాకుళంజిల్లా టొబ్బిలిలో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో 500 పాకలు రెండు జనపనార గిడ్డంగులు ఒక టింబర్ డిపో కాలిపోయాయి. ఆస్తినష్టం 2 లక్షల రూపాయలని అంచనా వేయబడింది.

గత బుధవారం కడపజిల్లా, రంగా[illegible]రంలో జరిగిన అగ్నిప్రమాదంలో 14 పాకలు దగ్ధమైపోయాయి. ఒక స్త్రీ మరణించింది. రూ. 25 వేల ఆస్తి నష్టం సంభవించింది.

రాజమండ్రి రీజనల్ జనరల్ బాడీ

రాజమండ్రి, మార్చి 16

ఆంధ్ర ప్రొవిన్షియల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాజమండ్రి రీజనల్ జనరల్‌బాడీ సమావేశం శ్రీ వయ్యాట్, హరిజిల్లా అధ్యక్షతన యిటీవల జరిగింది. కమిటీ ఎన్నికైంది.

శ్రీ ఎస్. వి. రమణరావు రీజనల్ అధ్యక్షులుగా, శ్రీ కె. రంగారావు ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎ. రామారావ్ కార్యదర్శిగా, శ్రీ బి. వెంకటరావు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, శ్రీ సి. అప్పారావు ఆఫీసు కార్యదర్శిగా, శ్రీ టి. సూర్యనారాయణ, శ్రీ వై. ప్రకాశరావు అసిస్టెంటు కార్యదర్శులుగా శ్రీ కె. నాగేంద్రరావు కోశాధికారిగా ఎన్నికయ్యారు.

గుజరాత్ విద్యార్థి నాయకుల విడుదల

న్యూఢిల్లీ, మార్చి 16

[illegible] సమితి అధ్యక్షుడు [illegible] మంది గుజరాత్ విద్యార్థులను నేటి సాయంత్రం విడుదల [illegible].

అరెస్టైన అహ్మదాబాద్ వెళ్తున్నారు. కాసేపటిలో నలుగురు విద్యార్థి ప్రతినిధులు శ్రీమతి గాంధీని నేడు కలుసుకున్నారు. తరగతులకు తిరిగి హాజరవుతామని వారు హామీ యిచ్చారని తెలుస్తోంది.

శాసనసభను అన్యాయంగానైనా రద్దుచేసి సందుకు వారాన మెన అభినందించారని సమితివర్గాల కథనం. ఈ కార్యకలాపాలు, మెజార్టీ జనసంఘ్‌కాని ఆర్ ఎస్ ఎస్ గాని లేదని వారు ప్రధానికి చెప్పినట్లు ఆ వర్గాలు తెలిపాయి.

7000 మంది ప్రదర్శన

అహ్మదాబాద్ మార్చి 16

సురేంద్రనగర్‌లో నేడు 7000 మంది యువతీ యువకులు [illegible] ప్రభుత్వ స్వాధీనం చేయాలని విజయోత్సవ ప్రదర్శనలు చేశారని వార్త.

ఇద్దరు బాలికలకు గాయాలు

అహ్మదాబాద్‌లోని విజయోత్సవ ప్రదర్శన పై పోలీసులు నేడు కాల్పులు జరపగా ఇద్దరు బాలికలు గాయపడ్డారు.

ప్రదర్శకులు బస్సుపై, పోలీసులపై రాళ్ళు వేశారని పోలీసులు చెప్పారు.

మార్చిలో సెంట్ బ్యాంక్ పోస్టాఫీసులను చుట్టుముట్టిన ప్రజలపై పోలీసు కాల్పులు జరిగాయి.

కర్ఫ్యూ విధింపు

నగరంలోని కలూపూర్ ప్రాంతంలో 12 గంటల కర్ఫ్యూ మిగతా ప్రాంతంలో 9 గంటల ముందే కర్ఫ్యూ విధించారు.

నాగాలాండ్ సమస్యకు పరిష్కారం

ముఖ్యమంత్రి ఆహ్వానం

కోహిమా మార్చి 1[illegible]

నాగాసమస్యపై [illegible] ప్రభుత్వ [illegible] విధానంతో [illegible] జరగగలదని నాగాలాండ్ ముఖ్యమంత్రి [illegible] ప్రకటించారు.

ఈ విషయంపై కేంద్రం అభిప్రాయం [illegible] యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ [illegible] రాజకీయ [illegible] అన్నారు. [illegible]

[illegible]

నాగాలాండ్ [illegible] శాంతి [illegible] పేటీ [illegible] అన్నారు.

ప్రభుత్వానికి రైల్వేకార్మిక ఫెడరేషన్ అల్టిమేటం

న్యూఢిల్లీ, మార్చి 16

రైల్వే కార్మికుల తమ డిమాండ్లను ఏప్రిల్ 10వ తేదీలోగా [illegible] అంగీకరించకపోతే సమ్మె జరుపుతామని అఖిల భారత రైల్వే కార్మికుల ఫెడరేషన్ అల్టిమేటం యిచ్చింది.

ఎ ఐ టి యు సి ఆధ్వర్యంలో రైల్వే కార్మికుల ఫెడరేషన్ ఏర్పాటు నిన్న మార్చి పత్రికా గోష్ఠిలో అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే తెలియచేస్తూ యీ అల్టిమేటమ్ యిచ్చారు.

సంప్రతింపుల ద్వారా పరిష్కారం చేసుకునేందుకు రైల్వే మంత్రిత్వశాఖ ముందుకు రాని పక్షంలో తొమ్మిది రైల్వే మండలాలలో ఫెడరేషన్ అనుబంధ రైల్వే కార్మిక యూనియన్లు 2.25 లక్షల మంది సమ్మె పోరాటం జరుపుతాయని శ్రీ డాంగే ప్రకటించారు.

కేరళ ప్రభుత్వానికి ప్రమాదం లేదు

అచ్యుతమీనన్

న్యూఢిల్లీ, మార్చి 13

కేరళ ఐక్యసంఘటనకు ప్రమాదం లేదని ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ నేడిక్కడ అన్నారు.

రాష్ట్ర రాజకీయ పరిస్థితి గురించి [illegible] సమావేశంలో ప్రధాని శ్రీమతిగాంధీకి తెలిపామన్నారు.

కేరళ హోంమంత్రి శ్రీ కరుణాకరన్ కూడా ప్రధానితో వేరుగా సమావేశమై పరిస్థితి సమీక్షించారు.

ఆయన వెంట పి. సి. సి. అధ్యక్షులు శ్రీ ఆంథోనీ వచ్చారు. సోమవారం తిరిగి వెళ్ళే లోపులో కరుణాకరన్ కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి కలుసుకుంటారు.

మద్రాసుకు ఎస్. టి. డి. సర్వీసు

మద్రాసు మార్చి 1[illegible]

మద్రాసు సికింద్రాబాద్ విజయవాడల మధ్య సబ్‌స్క్రయిబర్ ట్రంక్ డయలింగ్ యీ నెల ఆఖరులో ప్రారంభమవుతుందని మద్రాసు టెలిఫోన్స్ జనరల్ మేనేజర్ శ్రీ ఎ. కె. అనంతరామన్ నేడిక్కడ చెప్పారు.

పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ మద్రాసు నుండి న్యూఢిల్లీ, బెంగుళూరు ఎర్నాకుళం మధ్య యస్ టి డి వచ్చే సంవత్సరం ప్రారంభమవుతుందని చెప్పారు.

మద్రాసు - నెల్లూరుల మధ్య నేడిత సర్వీసు మార్చి 25 నుంచి ప్రారంభించటం జరుగుతుంది.

డీలర్ల హర్షం

విజయవాడ మార్చి 16

ఎరువుల పంపిణీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటంపట్ల ఆంధ్రప్రదేశ్ ఎరువుల డీలర్ల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రాధాకృష్ణమూర్తి హర్షం ప్రకటించారు.

ఆహార ఉత్పత్తి పెంచేందుకు ఎక్కువ మొత్తంలో ఎరువుల కేటాయింపులను పొందేందుకు ప్రభుత్వం తన యత్నాలను ద్విగుణీకృతం చేయాలన్నారు.

ఎరువుల సక్రమ పంపిణీలో డీలర్ల సహకారం వుంటుందని తెలియచేస్తూ ఎరువుల పంపిణీకి ఏర్పాటుచేసే వివిధ కమిటీలలో డీలర్ల ప్రతినిధులను కూడ చేర్చుకోవాలని శ్రీ రాధాకృష్ణమూర్తి ప్రభుత్వాన్ని కోరారు.

ఉద్యోగుల సమైక్య కార్యాచరణ

న్యూఢిల్లీ మార్చి 16

కేంద్ర ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించనిపక్షంలో సమైక్య విస్తృత కార్యాచరణను జరపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంస్థల జాతీయ సమన్వయ [illegible] నిర్ణయించింది.

వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలకు చెందిన 140 మంది ప్రతినిధులు నిన్నయిక్కడ సమావేశమై కోర్కెల సాధనకై ఏప్రిల్ 19న ఒకరోజు నిరసన సమ్మె జరపాలని నిర్ణయించారు.

అవసరాల ప్రాతిపదికపై కనీసవేతనం ధరల పెరుగుదలకు అనుగుణంగా పూర్తి పరిహారం బోనస్ ట్రేడ్ యూనియన్ హక్కులు మొదలైన సమస్యలను పరిష్కరించాలని సమన్వయ కోరింది.

కేరళలో సిమెంట్ కంట్రోలు

తిరువనంతపురం మార్చి 16

కేరళలో సిమెంట్ కంట్రోలును రాష్ట్ర ప్రభుత్వం తిరిగి విధించింది.

కంట్రోలు ఉత్తర్వు వెంటనే అమలులోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

సుబ్బారావు నియామకం

హైదరాబాద్ మార్చి 16

గనుల పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షునిగా శాసనసభ్యులు శ్రీ కె. సుబ్బారావును నియమించారు.

ఆహార ధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనం

ప్రధానికి మెమోరాండం

న్యూఢిల్లీ మార్చి 16

ఆహారధాన్యాల టోకువ్యాపారం స్వాధీనం చేసుకోవాలసిందిగా మార్క్సిస్టుపార్టీ నాయకత్వాన గల రైతు సంఘం నేడు ప్రభుత్వాన్ని కోరింది.

సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడు ప్రధానమంత్రి శ్రీమతి గాంధిని కలుసుకుని పై మేరకు ఒక మెమోరాండం సమర్పించారు.

ఆహారధాన్యాల సేకరణకు నిర్బంధ లెవీ పథకాన్ని ప్రవేశపెట్టవలసిందిగా ఆ మెమోరాండంలో కోరారు.

ఒది ఎకరాల మాగాణీ లేదా 20 ఎకరాల మెట్ట కంటె మించి భూములు కలిగివున్న వారిపద్దనుంచి మొత్తం నిల్వలను స్వాధీనం చేసుకోవాలని అంతకులోపు భూములు కలిగివున్న వారినుంచి లెవీ విధించరాదని ఆ మెమోరాండం కోరింది.

భూస్వాములవద్ద అమ్మకానికిగల నిల్వలను ప్రభుత్వం సేకరించగలిగితే పట్టణ పారిశ్రామిక కొరత ప్రాంతాలలో 500 గ్రాముల చొప్పున సరఫరా చేయటానికి సరిపైన నిల్వలు లభ్యమవుతాయని ఆ మెమోరాండం పేర్కొంది.

8 గంటల పని అమలు జరపాలి

జిన్నింగ్ అండ్ ఆయిల్ మిల్స్ వర్కర్స్ డిమాండ్

గుంటూరు మార్చి 13

పురుష కార్మికులకు రోజుకు రు 6, స్త్రీ కార్మికులకు రోజుకు రు 4 కూలి యివ్వాలని రోజుకు 8 గంటల పని అమలు జరపాలని జిన్నింగ్ అండ్ ఆయిల్‌మిల్స్ కాటన్ మిల్స్ యజమానులను కోరుతూ వర్కర్స్ యూనియన్ తీర్మానించింది.

జిన్నింగ్ అండ్ ఆయిల్‌మిల్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి మల్లిఖార్జునరావు అధ్యక్షతన యీ నెల 10న 500 మంది కార్మికులు పేరేచర్లలో సమావేశమై శ్రీకృష్ణా జిన్నింగ్ ఇండస్ట్రీస్ (నల్లపాడు) యజమాని వెంటనే లాకౌట్ ఎత్తివేయాలని కార్మికులకు పని కల్పించాలని విజయా కాటన్ అండ్ జిన్నింగ్ మిల్స్ కంపెనీ (నల్లపాడు)లో చెల్లి కాటన్ అండ్ జిన్నింగ్ మిల్లులో తీసివేసిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని, జిన్స్ కాటన్ ప్రెస్ ఆయిల్స్ విభాగాలలో పనిచేస్తున్న ఆయిల్ ఫిట్టర్స్ ఎలక్ట్రీషియన్స్ తదితరులను నెలసరి ఉద్యోగులుగా తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గస్తీదళంపై నక్సలైట దాడి

మూడు తుపాకులు, స్టెన్‌గన్ స్వాధీనం

ఖార్ (ప. బెంగాల్) మార్చి 1[illegible]

నిన్న సాయంత్రం యిక్కడ జాతీయ హైవేపైన సాయుధ పోలీసు గస్తీదళంపై నక్సలైట్లుగా అనుమానించబడుతున్న కొందరితో కూడిన ఒక ముఠా దాడిచేసి మూడు రైఫిళ్ళు ఒక స్టెన్‌గన్ తీసుకుపోయినట్లు పోలీసులు తెలియచేశారు.

అక్కడవున్న నలుగురు గస్తీపోలీసులలోను ఒకరిని ఆ ముఠా తమతో తీసుకుపోయింది. తర్వాత ఆ పోలీసు కానిస్టేబుల్ సమీపప్రాంతంలోనే దొరికాడు.

నక్సలైట దాడిలో గాయపడిన మిగిలిన పోలీసులను ఆసుపత్రిలో చేర్చారు.

వెంటనే మరొక పోలీసు పెట్రోల్ పార్టీ అక్కడకు వచ్చి నక్సలైట ముఠాపై కాల్పులు జరపగా ముగ్గురు సభ్యులు లొంగిపోయారు. వారిలో ఒకరికి గాయాలు తగలగా, తర్వాత అతణ్ణి ఆసుపత్రిలో చేర్చారు.

రైల్వే మినిస్టీరియల్ సిబ్బంది హెచ్చరిక

హైదరాబాద్ మార్చి 17

తమ ఉద్యోగాలను [illegible] చేయకపోతే ఏప్రిల్ 1 నుంచి [illegible] పని ఆందోళన ప్రారంభిస్తామని ఇండియన్ రైల్వేస్ మినిస్టీరియల్ సిబ్బంది అసోసియేషన్ ఒక ప్రకటనలో హెచ్చరించింది.

ప్రస్తుతం యీ సిబ్బంది దేశవ్యాప్తంగా [illegible] ఎదుట ధర్నా కొనసాగిస్తున్నారని అసోసియేషన్ రాష్ట్ర శాఖల అధ్యక్షులు శ్రీ [illegible] ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఫెర్నాండెజ్ హెచ్చరిక

[illegible] మార్చి 16

[illegible] రైల్వే [illegible] ఏప్రిల్ 10 [illegible] సమ్మె [illegible] అనివార్యమవుతుందని ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడిక్కడ అన్నారు.

[illegible] ఫ్యాక్టరీయే దివాళా

[illegible]

విశాఖపట్నం, మార్చి 16

కోర్టుద్వారా న్యాయంపొందేందుకు ఒక ఫ్యాక్టరీ కార్మికులకు 9 సంవత్సరాలు పట్టగా కోర్టు కార్మికుల కనుకూలంగా తీర్పు యిచ్చినప్పటికి ఈ పుణ్యకాలంలో ఫ్యాక్టరీ కాస్తా దివాళాతీసింది.

మొన్న జరిగిన సదస్సులో ఎ ఐ టి యు సి నాయకుడు శ్రీ పట్నాయక్ (విజయనగరం) [illegible] కార్మిక శాఖ లోపాన్ని ఉదాహరణగా పై అనుభవాన్ని తెలిపారు.

47 మందిమంది కార్మికులకు అనుగుణంగా కోర్టునుంచి అవార్డు సంపాదించుకొని వచ్చే టప్పటికి దాన్ని అమలు జరపవలసిన మేనేజిమెంటు అంతరించిపోవటం తన అనుభవానికి వచ్చిందని ఆయన అన్నారు.

కోర్టుల్లో జాగును గురించి అనేకమంది వక్తలు ఆగ్రహం చేశారు. మేనేజిమెంట్లు మధ్యవర్తిత్వం అంటే సుదీర్ఘ సంప్రదింపులనే కోరుకుంటాయని వారు చెప్పారు.

ఎందుకంటే ఆ విధంగా కార్మికులను కోర్టులచుట్టూ తిప్పడం ద్వారా, కార్మికులను బలహీనపరచటాని కవకాశం ఉంటుంది గనుక అని వారు తెలిపారు.

గుంటూరు రవాణా కార్మికుల విజయం

గుంటూరు మార్చి 17

నేరుదయమే సమ్మె ప్రారంభించిన గుంటూరు పట్టణ రవాణా ఉద్యోగులు విజయం సాధించారు.

